కాంగ్రెస్ సర్కార్ మోసాలను ఇంటింటికీ చేరవేయాలి

బీఆర్ఎస్వీ -2025 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పాల్గొన్న బీఆర్ఎస్వీ శ్రేణులు

అయిజ, జనవరి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలను ఇంటింటికీ చేర వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చినట్లు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య తెలిపారు. సోమవారం హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ -2025 క్యాలెండర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించినట్లు పల్లయ్య పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 మోస పూరిత హామీలకు 420 రోజులు అవుతున్న దృష్ట్యా ఈనెల 30వ తేదీన మహా త్మాగాంధీ విగ్ర హానికి 420 హా మీలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించి తెలంగాణ సమా జానికి వివరించాలని కేటీఆర్ ఆదేశించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు బాలు, ప్రధానకార్యదర్శి పరశురాం, ఓయూ నాయకులు నరేశ్, మాజ్, అశోక్, సంజయ్, ముని, రహమాన్, ఆఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దు

• కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 27 : ప్రజాసమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని కలెక్టర్ సంతోష్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించగా మొత్తం 55 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు వచ్చిన ఫిర్యాదులను పెండిం గ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరి శీస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచే యాలన్నారు. మీ పరిధిలో పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి మీ పరిధిలో పరి ష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించిన వెంటనే వా రికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరు లు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరపాలి

ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన నేతన్నకు చేయూత (త్రిస్ట్‌ఫండ్)స్కీంలో రూ.70ల క్ష నుంచి 80ల క్ష వరకు అక్రమాలు జరిగాయని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సోమవారం కలెక్టర్‌కు ప్రియదర్శిని మహిళా చేనేత సహకార సంఘం అధ్యక్షురాలు సత్యమ్మతో పాటు మరి కొంతమంది చేనేత కార్మికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్ర భుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన జియోట్యాగ్ నెంబర్లను చేనేత కార్మికులకు తెలియకుండా ఆనెంబర్లపై కొంతమంది కోట్ల రూపాయల చీరల వ్యాపారం చేస్తూ చేనేత కార్మికుల ము సుగులో

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

లక్షల రూపాయలు లబ్ధి పొందారని వారు కలెక్టర్ దృష్టికి తీసు క్షొరు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమాలకు పాల్పడినటువంటి వారితో పాటు వారికి సహకరించిన చేనేత జౌళిశాఖ అధికారులపై చర్యలు తీసు కొని ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్పీ రావుల గిరిధర్, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు

• ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, జనవరి 27 : ప్రతి జ్ఞక రూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జె.ఎస్ రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో రూపొందించిన పోస్టర్‌ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. బైక్ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు, జాతీయ రహదారిలో గల హోటళ్లు, వివిధ దుకాణ సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల వద్ద ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేశ్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, నిర్వాహకులు సతీశ్ రాజు, మహిమరాజు, రమేశ్ పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 6 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 6 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గర య్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజావా ణి లో 5 భూ ఫిర్యాదులు, 1 పరస్పర గొడవల ఫిర్యాదు అందినట్లు ఎస్పీ తెలిపారు.

వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

• న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, జడ్జి రజిని

వృద్ధాశ్రమం, చేయూత అనాథ ఆశ్రమాలను తనిఖీ చేస్తున్న జడ్జి రజిని

వనపర్తి టౌన్, జనవరి 27 : వసతి గృహాల్లో మెరు గైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రజిని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమాన్ని, చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాథ ఆశ్రమాన్ని ఆమె సందర్శించారు. ఆశ్రమాల్లో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రోజు కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు అల్పాహారం, భోజనం, బియ్యం, కూరగాయలను తనిఖీ చేశారు.

అదేవిధంగా వసతి గృహాల్లో పరిసరాలను పరిశీలించారు. అక్కడ నిర్వాహకులకు లైబ్రరీ , డ్రాయింగ్ కిట్స్ ఏర్పాటు చేయమని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగ ల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలసంఖ్య పెంచాలి

పాన్‌గల్ పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

పాన్‌గల్, జనవరి 27: ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలని డీఎం హెచ్‌వో శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పీహె చ్‌సీని ఆయన తనిఖీ చేశారు. దవాఖానలో రికార్డులు, పరి శీంచారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణులను గుర్తించి ప్రభుత్వ దవా ఖాలో ప్రసవాలు అయ్యేలా చూడాలని సూచించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా టీబీ నోడల్ అధికారి వంశీకృష్ణ, మండల వైద్యాధికారి చంద్రశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితీలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సీఐలకు సేవా పథకాలను అందజేస్తున్న ఎస్పీ

నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

• ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, జనవరి 27 : ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైర వీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసుల సేవలను వినియో గి చుకోవాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారంనిర్వహించిన ప్రజావాణికి 7 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అలం పూర్, గద్వాల, శాంతినగర్ సీఐ పాల్గొన్నారు.

సీఐలకు సేవా పథకాల అందజేత

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పథకాలకు ఎంపికైన అలం పూర్ సీఐ రవి బాబు, శాంతినగర్ సీఐ టాటా బాబుకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని ఎస్పీ తోట శ్రీనివాసరావు తన చాంబర్‌లో పథకాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య ఉన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

మానవపాడు, జనవరి 27 : ఎలాంటి అనుమ తులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. సోమవారం కర్నూలు జిల్లా పంచలింగాల శివరులోని తుంగభద్రానది నుంచి ఇసుక లోడుతో జల్లా ప్రధం గ్రామ శివారులోని ఆర్డీఎస్ కాల్వ మీదుగా జల్లాపురం గ్రామానికి వెళ్తున్న క్రమంలో తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేక పోవడంతో ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పోలీస్‌స్టే షన్‌కు తరలించి డ్రైవర్ వెంకటప్రతాప్ నాయుడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఖిల్లాఘణపురం, జనవరి 27: ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలో సోలీపూర్ గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం గ్రామానికి చెందిన నారాయ ణొడ్డి గ్రామాల్లో తక్కువరేటుకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తన ఇంట్లో నిల్వచేసి ఉంచాడు. విశ్వసనీయ సమాచారం మేరకు డిప్యూటీ తాసీల్దార్ దుబ్బాక పరమేశ్ నారాయ ణొడ్డి ఇంటికి వెళ్లి బియ్యాన్ని గుర్తించి పంచనామా నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని రేషన్ డీలర్ చంద్రకళ వద్ద తాత్కాలికంగా భద్రపర్చారు. సివిల్ సప్లయి అధికారి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద..

అలంపూర్ చౌరస్తా, జనవరి 27 : ఆటోలో సోమవారం తెల్లవారుజా ము రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా బ్లూ కోర్ట్ సిబ్బంది నాగేశ్, ఖాదర్‌భాష పుల్లూరు గ్రామ శివారులోని టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆటో డ్రైవర్ సుధాకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

అలంపూర్/వడ్డేపల్లి, జనవరి 27 : కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నుంచి అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ కాకుండా సీపీఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయలని కోరుతూ సోమవారం తాసీల్దార్లకు ఉపాధ్యా యులు వినతిపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తాసీల్దార్లు మంజుల, ప్రభాకర్ టీఎస్ పీఆర్టీయూ నాయకులు దేవేందర్‌రెడ్డి, వెంకటనర్సమ్మ, ఊషన్న, రాజు, అయ్యన్న, సునీల్, వెంకటనా యుడు, వీరేశప్ప, కృష్ణవేణి, సునీత, సురేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జనవరి 27: కేంద్రప్ర భుత్వం సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సోమవారం తాసీల్దార్ సత్యనారాయణరెడ్డికి తెలంగాణ పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి కాశీం, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటస్వామి, తిరుపతయ్య వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యాని ఫెస్టోలో సీపీఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేశారని, ఆమేరకు పాత పెన్షన్ విధానం అమలుచే యాలని డిమాండ్ చేశారు.

తాసీల్దార్‌కు ఉపాధ్యాయుల వినతి

కొత్తకోట, జనవరి27: సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేయాలంటూ ప్రభుత్వ ఉపాధ్యా యులు సోమవారం తాసీల్దార్ వెంక టే ములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర చంద్రశేఖర్ మాట్లా డారు. కార్యక్రమంలో పీఆర్ టీయూ టీఎస్ మండల ప్రధాన కార్యదర్శి భీంపల్లి బాలరాజు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి రాజారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీశైలం పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

అయిజ, జనవరి 27 : పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి కోరారు. సోమవారం అయిజ పట్ట ణంలోని తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసో సియేట్ రాష్ట్ర అధ్య క్షుడు ఏబేలు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, భీమేశ్, నర్సింహులు, సుదర్శన్, శ్యాంసన్, తిమ్మప్ప, రామానాయుడు, గోవిందు, వెంకటేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జనవరి 27 : ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్ట రే ట్‌లో నిర్వహించిన ప్రజావా ణి లో అదనపు కలెక్టర్ జి.వెంక ట్వేర్లుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీం ప్రజావాణి ద్వారా జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు , జిల్లా ప్రజావా ణి లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావా ణి లో మొత్తం 67ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి

విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న అదనపు కలెక్టర్

• అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల, జనవరి 27 : ప్రతి జ్ఞకూ సేవాగుణం అలవర్చుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వఅ ఖ్షసన ఉన్నత పాఠశాలలో హెల్పింగ్‌హ్యాండ్స్ నిర్వా హకులు రత్న పి పల్లిడ్డి ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ కార్యక్రమం చేపట్టగా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతి థిగా హాజరై 227మంది విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపం ఇంకో దీపాన్ని వెలి గిస్తున్నట్లు ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరు కొని ఇతర జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యలో వెనుక బడిన వారికి చేయూత నిస్తే వారు మంచిగా చదవ డానికి అవకాశం ఉంటుందన్నారు. చదువు అంటే భయపడకూడదని చదువులో భయం వీడితే ఉన్నత శిఖరాలు అధిరో హించవచ్చన్నారు. ప్రస్తుతం అందిస్తున్న మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకే కాకుండా పోటీ పరీక్షలకు బాగా ఉపయోగపడుతాయని చెప్పారు. తాను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదవి ఇంతటి స్థాయికి ఎదిగానని విద్యార్థులకు చెప్పారు. మంచిగా చదు వ్కొని పదోతరగతిలో 100శాత ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. రెండు నెలలు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు వెంకట్రామయ్య ఉపాధ్యా యులు, హెల్పింగ్‌హ్యాండ్ నిర్వా హకులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, జనవరి 27: ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్స్ జిల్లాలో పకడ్బందీగా నిర్వ హించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్ట రే ట్‌లో ఇంటర్ ప్రాక్టికల్స్, పర్యావరణ విద్య, నైతిక, మానవ విలువల పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ కలిపి ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు 3,404మంది, సెకం డియర్‌లో 3,187మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. జిల్లాలో పరీ క్షలు సజా వుగా నిర్వ హించేందుకు 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రాక్టికల్ పరీ క్షలు ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. జనవరి 29వ తేదీన నైతిక విలువలు, మానవ విలువలు బ్యాక్‌లాగ్ విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని, జనవరి 30వ తేదీన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు పర్యావరణ విద్యపై పరీక్ష ఉంటుందని చెప్పారు. పరీక్షలు నిర్వ హించే కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసు కోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఆర్టీసీ బస్సులు పరీక్షల సమ యానికి నడపాలని ఆర్టీసీ అధికా రులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిం టెం డెంట్లు పరీక్షలు సజా వూ నిర్వహించేందుకు అవసర మైన చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జి.వెంక ట్వేర్లు, ఇంటర్ నోడల్ అధికారి అంజయ్య, జిల్లా అధికారులు ఉన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

వాకిటి శ్రీధర్‌ను సన్మానిస్తున్న టీటీయూ సంఘం నేతలు

వనపర్తి టౌన్, జనవరి 27: వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్, ఐదుసార్లు కౌన్సిలర్‌గా ప్రజా సేవ చేసిన బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు భారతి ప్రేమ్‌నా ఖొడ్డిని వేర్వేరుగా శాలువా పూలమాలలో సోమవారం టీటీయూ (తెలంగాణ టీచర్స్ యూనియన్) సంఘం నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా టీటీయూ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రతా ఖొడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవలు కొన సాగించి ప్రజల మన్ననలు పొందాలని వారు అకాంక్షించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షుడు కృష్ణయ్య, వనపర్తి మండల అధ్య క్షుడు వెంకటేశ్, కార్యదర్శి భాను, చెన్నప్ప, రాజ శేఖర్ ఉన్నారు.



అమరచింత మున్సిపల్ కౌన్సిల్ సభ్యులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగేశ్వర్‌రెడ్డికి డాక్టరేట్

వనపర్తి టౌన్, జనవరి 27: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళాశాల యాజమాన్య సభ్యులు, కెమిస్ట్రీ అధ్యాపకుడు నాగేశ్వర్‌రెడ్డి వరల్డ్ పిస్ సమ్మిట్ గౌరవ డాక్ట రే ట్‌ను అందుకున్నారు. ప్రాంప్టన్ ఇంట ర్నే షనల్ యూనివర్సిటీ కెనడా వారు ఈనెల 25వ తేదీన బెంగుళూర్‌లో వరల్డ్ పీస్ సమ్మి ట్‌లో అవార్డును ఆయనకు అంద జేశారు. ఈ అవార్డు రావడంపై ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్య సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, వరప్రసాదరావు, సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్ అభినందనలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

రాజోళి, జనవరి 27 : మేజర్ పంచాయతీ రాజోళి గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి చేసిన పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్యను రాజోళి గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. కలెక్టర్ , ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ పుర స్కార పత్రం అందజేయగా విషయం తెలుసుకున్న గ్రామస్తులు పంచాయతీ కార్యాలయంలో కృష్ణయ్యను శాలువాతో సన్మానిస్తూ స్వీట్లు పంచారు.

కౌన్సిల్ సభ్యులకు సన్మానం

అమరచింత, జనవరి 27; మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ముగిసిపోవడంతో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులను సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ సిగ్ నివాసంలో చైర్‌పర్సన్ మంగమ్మతో పాటు కౌన్సిల్ సభ్యులు లక్ష్మి, రాజ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు షాన్‌వాజ్, షాహిన్ బేగం, మార్కె ట్ కమిటీ చైర్మన్ రాజులను బీఆర్ఎస్ నాయకులు పూలమా లశాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు నర్సింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

ధరూరు, జనవరి 27 : ధరూరు నూతన ఎస్సైగా కొండ శ్రీహరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎస్సై అబ్దుల్ షుకూర్ వీఆర్‌కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మహ బూబ్‌నగర్ టౌన్ ఎస్సీ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీహరి ఇక్కడకు బదిలీ అయ్యారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

ధరూరు, జనవరి 27: పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఎంఈవో రవీంద్ర బాబు అన్నారు. సోమవారం మండలంలోని నీలహళ్లి, అల్వాల్‌పాడు గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరి శీంచారు.

మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్

వనపర్తి టౌన్, జనవరి 27 : జిల్లాలోని 5 మున్సిపాలి టీలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. జనవరి 26వ తేదీ ఆదివారంతో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్ల పదవీ కాలం పూర్తి కావడంతో సోమవారం నుంచి మున్సిపాలిటీలలో ప్రత్యేకాధికారుల పాలన ప్రారం భమైంది. జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, ఆత్మకూర్, కొత్త కోట, అమరచింత మున్సిపాలిటీలకు ప్రత్యేక అధి కారిగా సోమవారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేప ట్టారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో..

గద్వాలటౌన్, జనవరి 27 : మున్సిపల్ కౌన్సిల్ పాలన ఆదివారంతో ముగిసింది. దీంతో సోమవారం ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ఈ మేరకు అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావును మున్సిపల్ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన విధులు చేపట్టాల్సి ఉంది.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, జనవరి 27: మండలంలోని అన్నారం తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మీబాయి(78) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుం బాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. మృతుడి కుటుం బానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెం